పిన్‌కేర్ బ్యాంకు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పిన్‌కేర్ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం జీడి నెల్లూరు మండలం కె.నాసనపల్లి, రామానాయుడుపల్లి, కె.వెంకటాపురం గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి రోగులకు ఉచిత వైద్యపరీక్షలు, మందులు పంపిణీ చేశారు. జీడి నెల్లూరు మండలంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పిన్‌కేర్ బ్యాంకు డీజియం వెంకట స్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిన్‌కేర్ బ్యాంకు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

సామాన్యులకే ప్రాధాన్యత..!

టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షునిగా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

వేదపండితుల ఆశీర్వచనం

ప్రజాశక్తి -తిరుమల

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షునిగా భూమన కరుణాకర్‌రెడ్డి గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధిలో టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి భూమన కరుణాకర్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా వచ్చిన భూమనకు మహాద్వారం వద్ద ఈవో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత శ్రీ వకుళామాత, శ్రీ విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, శ్రీభాష్యకార్ల సన్నిధి, శ్రీ యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు . రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టీటీడీ ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందించారు. అంతకు ముందు ఆయన తిరుపతిలోని శ్రీతాళ్లపాక గంగమ్మను దర్శించుకున్నారు. అలిపిరి లోని సప్త గోప్రదక్షిణ మందిరాన్ని దర్శించి గో పూజలో పాల్గొని పాదాల మండపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆర్‌కె రోజా, అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సామాన్య భక్తులకే నా ప్రాధాన్యం : భూమన

సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం చేయించడానికే ప్రాధాన్యత ఇస్తానని, ధనవంతుల సేవలో తరించేవాడిని కాదని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ధనవంతులు, విఐపిలు దర్శనాల గురించి తాపత్రయపడితే స్వామివారి ఆశీస్సులు లభించవనే వాస్తవం గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం గురువారం ఆయన అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయ, ఆశీస్సులతో ఊహించని విధంగా తనకు రెండవ సారి టీటీడీ చైర్మన్ గా పనిచేసే మహద్భాగ్యం దక్కిందన్నారు. ఇంతటి అదష్టం ఇచ్చిన స్వామివారికి, మరోసారి పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. 2006 నుండి 2008 వరకు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా పని చేసిన సమయంలో ఒక వైపు సనాతన హిందూ ధర్మాన్ని దేశవ్యాప్తంగా విస్తత ప్రచారం చేస్తూనే, సామాన్య భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు అనేక నిర్ణయాలు తీసుకుని అమలు చేశామన్నారు. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్టు చెప్పారు.

ఎందరో ధర్మకర్తల మండలి అధ్యక్ష్యులు, కార్యనిర్వహణాధికారులు, కార్యనిర్వాహక అధికారులు, ఉద్యోగుల కషి, స్వామివారి పట్ల అచంచల భక్తి, విశ్వాసం తో పని చేసినందువల్ల టీటీడీలో మంచి వ్యవస్థ ఏర్పడిందన్నారు. దీన్ని మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళి, సనాతన హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడంతోపాటు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేలా తమ ధర్మకర్తల మండలి పనిచేస్తుందన్నారు. గతంలో తాను ఛైర్మన్‌గా పనిచేసిన హయాంలో సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా ఆచరణలో చేసి చూపామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హదయాల్లో తీర్చిదిద్దేలా వారిలో ఆధ్యాత్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. హోదా, అధికారం, తాము ముఖ్యులమనే భావనతో దేవుడి దగ్గరికి వచ్చేవారిని ఆయన క్షణకాలమైనా చూడకపోతే ఉపయోగం లేదన్నారు. దేశవిదేశాల్లోని హిందువులందరినీ ఏకతాటిపైకి తెచ్చి హిందూ ధర్మాన్ని ప్రచారం చేసేలా టీటీడీ నాయకత్వం వహిస్తుందని చెప్పారు. తాను స్వామివారి సేవకులకు సేవకునిగా పనిచేస్తానని, అధికారం కోసం కాదని అన్నారు. స్వామివారిని భక్తుల దగ్గరికే తీసుకెళ్లి భక్తిప్రసాదం పంచుతామన్నారు.

గతంలో పాలకమండలి ఛైర్మన్‌గా పనిచేసిన కాలంలో దళిత గోవిందం పేరుతో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారితో పాటు శ్రీదేవి, భూదేవిని దళితవాడలకు తీసుకెళ్లి అక్కడే కల్యాణం నిర్వహించి వారికి స్వామివారి ఆశిస్సులు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. శ్రీనివాస కల్యాణాలు పెద్దఎత్తున నిర్వహించామని, ఉద్మడి ఆంధ్రప్రదేశ్‌లో 32వేలకు పైగా జంటలకు స్వామివారి సమక్షంలో కల్యాణమస్తు పేరిట పెళ్లిళ్లు చేశామన్నారు. దర్శనంతో సంబంధం లేకుండా కొండమీదకు వచ్చిన ప్రతి భక్తునికీ రెండు పూటలా కడుపు నిండా భోజనం చేసే అవకాశాన్ని కల్పించామన్నారు. నాలుగు మాడావీధుల్లో పాదరక్షలను నిషేధించామన్నారు. చంటిబిడ్డ తల్లులకు మహాద్వార దర్శనం కల్పించామన్నారు. పౌర్ణమి గరుడసేవ జరిపేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్వీబీసీ ఛానల్ ఏర్పాటు చేశామన్నారు. ఎస్వీ వేద విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించామని, రాజంపేటలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అర్చక శిక్షణ ఇచ్చామన్నారు. టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇప్పించామన్నారు. మీడియా సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

31లోపు రెండో దశ రీసర్వే పూర్తిచేయాలి

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాలో రెండవ దశ రీసర్వే ప్రక్రియను ఆగస్టు 31వ తేదీ లోపు పూర్తిచేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సి.సి.ఎల్.ఏ. కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే, సర్వేరాళ్లు నాటే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్, సీసీఎల్ఏ అదనపు ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో చిత్తూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జేసి పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ గౌస్ బాషా హాజరయ్యారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లో రెండవ దశ రీసర్వే ప్రక్రియను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని తెలిపారు. లక్ష్యం మేరకు హద్దు రాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

ఉపాధ్యాయులకు సైన్స్ వర్క్‌షాప్

జిల్లా స్థాయి వర్క్‌షాపులో పాల్గొన్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో రసాయన, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల రెండురోజుల వర్క్‌షాపును గురువారం జిల్లా విద్యాశాఖాధికారి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అర్థం చేసుకొనేలా బోధనపద్ధతిలో మార్పు తీసుకొచ్చేందుకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్వీ సైన్స్‌క్లబ్ అధ్వర్యంలో జిల్లాలోని 50మంది భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు ఫిజికల్ సైన్స్‌లో క్లిష్టమైన పాఠాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించుటకు అవసరమైన ప్రయోగపరికరాలతో క్లిష్ఠమైన ఫిజికల్ సైన్స్ పాఠ్యాంశాలను సహాయంతో బోధిస్తే విద్యార్థులకు చిరకాలం గుర్తుండిపోతుందని అన్నారు. జిల్లాసైన్స్ అధికారి రమణ పర్యవేక్షణలో జరుగుతున్న ఈకార్యక్రమంలో విద్యుత్, విద్యుదయస్కాంతత్వం, కాంతి పాఠాలలోని ప్రయోగ పరికరాలన్నీ తయారు చేశారు. విద్యార్థులకు పాఠాల అవగాహనకు కావల్సిన విద్యుత్ మోటర్ తయారీ, డైనమో, జనరేటర్, ఎలక్ట్రిక్ సర్క్యూట్ బోర్డ్, ఓమ్ నియమాన్ని నిరూపించే పరికరం, ఎలక్ట్రోస్కోప్, రియోస్టాట్ తయారీ, శ్రేణీ సమాంతర సంధానాల పరికరాలు, కండెక్టవిటీ టెస్టర్, ఆయర్ స్టెడ్ ఎక్స్పెరిమెంట్, గాల్వానోస్కోప్ మొదలగు 25వర్కింగ్ మోడల్స్‌ను తయారు చేయించారని తెలిపారు.

పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలి: మేయర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగర పరిధిలోని మున్సిపల్ హైస్కూల్ గిరింపేటలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఒ.ప్రభావతిదేవి ఆధ్వర్యంలో జిల్లా ఆర్‌బిఎస్కే కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్ నేతత్వంలో చిత్తూరు నగర పాలక సంస్థ మేయర్ అముద పిల్లలకు మాత్రలు వేసి ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రుల కర్తవ్యమని, భవిష్యతుల్లో పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారైతేనే వారిలో నైపుణ్యాభివద్ధి పెంపొందుతుందని అందుకోసం ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం, శారీరక, మానసిక అభివద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 1 నుంచి 19 సంవత్సరాలలోపు వయస్సు వారికి అల్బెండజోల్ మాత్రలు వేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగర కమిషనర్ డాక్టర్ అరుణ, డిపిఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ లోకేష్, చంద్రశేఖర్, డెమో జయా రాముడు, స్థానిక కార్పొరేటర్, స్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాత్రలు మింగిస్తున్న నగర మేయర్ అముద

నాడు- నేడు పనులు పూర్తి చేయండి: కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జీఈఆర్ తక్కువగా ఉన్న మండలాలు జీఈఆర్ పెంచాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో డీఈఓ విజేయేంద్రరావు, ఎస్ఎస్ఏ పిఓ.వెంకట రమణారెడ్డితో కలసి జీఈఆర్, మన బడి నాడు- నేడుపై ఎస్ఈ పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి, డిఎంఅండ్ హెచ్ఓ, డిసిహెచ్ఎస్, మున్సిపల్ కమిషనర్ల, డిప్యూటి డీఈఓలు, ఎంపిడిఓలు, ఎంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీఈఆర్ తక్కువగా ఉన్న మండలాలకు సంబంధించిన ఎంపిడిఓలు, ఎంఈవోలు జీఈఆర్ పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని (స్థూలనమోదు నిష్పత్తి) ఆదేశించారు. ముందుగా గ్రామాలలో వాలంటీర్ల ఇంటింటికి వెళ్లి 5 నుండి 18సంవత్సరాల పిల్లలు ఎంతమంది చదువుతున్నారు, లేదని సర్వే చేయాలని, సర్వే చేసిన తర్వాత పిల్లలు ఎంత మంది పిల్లలు పాఠాశాలలకు వెళ్లలేదని తెలుస్తుందన్నారు. పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయిస్తే జీఈఆర్ పెరుగుతుందని తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు ఫార్మట్ ద్వారా రిపోర్ట్‌ను ఎంపిడిఓలకు పంపించాలని అన్నారు. ఆధార్ కార్డులు కలిగిన పిల్లలందరూ పాఠశాలలో ఉండాలన్నారు. సర్వే చేసిన తర్వాత జీఈఆర్ తక్కువుగా లేదా ఎక్కువుగా ఉంటే ఎంపిడిఓలు, ఎంఈఓలు మళ్ళీ ఒక్కసారి వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. వాలంటీర్లు ప్రజాసాధికారత సర్వేచేసి తరువాత రిపోర్టును వెల్ఫేర్ అసిస్టెంట్లు తెప్పించుకోవాలాని ఆదేశించారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు వాలంటీర్ల వారీగా ఇచ్చిన రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు పంపించాలని ఆదేశించారు. మండలాల వారీగా జీఈఆర్‌పై సమీక్షించారు. డిప్యూటీ డీఈఓలకు ఎంపిడిఓలు సహకరించకపోతే కలెక్టర్ దష్టికి తీసుకురావాలన్నారు. అలాగే జిల్లాలో మనబడి నాడు- నేడు పథకం ద్వారా పాఠశాలలో జరుగుతున్న పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ శంకర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ల, డిప్యూటీ డీఈవోలు, ఎంపిడిఓలు, ఎంఈవోలతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవానిన పురస్కరించుకొని గురువారం ఐరాల మండలం అగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు సోమశేఖర్‌నాయుడు, ఏకాబరం, కృష్ణారెడ్డి, జగన్నాధ నాయుడులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై సమరశీల పోరాటాలను సాగిస్తూ విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేలా క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్‌లో సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, మోహన్, దేవరాజులు, సురేష్‌బాబు, సుబ్రమణ్యం, దేవరాజులు, అమ్ములు, గుణసుందరి, షభాన, ప్రతాప్‌రెడ్డి, కుసుమకుమారి, వెంకటరెడ్డి, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలమనేరు: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపియుటిఎఫ్) 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని యుటిఎఫ్ పలమనేరు డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా, యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు కె.గురుమూర్తి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిపి.ప్రకాష్ మాట్లాడుతూ 1974 ఆగస్టు10న యుటిఎఫ్ ఆవిర్భవించిందని, రాష్ట్రంలో లక్ష పైచిలుకు ఉపాధ్యాయ సభ్యత్వం కల అగ్రేసర సంఘంగా నేడు ఉందన్నారు. చెన్నుపాటి లక్ష్మయ్య, దాచూరి రామిరెడ్డి వంటి నాయకుల త్యాగాల ఫలితంగా ప్రస్తుత ఉపాధ్యాయులు అనేక సౌకర్యాలు పొందుతున్నారని అన్నారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు పిసి.బాబు, ఎ.కష్ణమూర్తి, కె.ప్రసన్న కుమార్, సీనియర్ నాయకులు పాపయ్య, కె.నాగభూషణం, డివిజన్ నాయకులు దయానందుడు, రామ్మోహన్, వేమచంద్రారెడ్డి, గురునాథం, హరికష్ణ, బషీర్ అహ్మద్, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, హరిప్రసాద్, కోదండరెడ్డి పాల్గొన్నారు.

ఐరాల మండలం అగరంపల్లి స్కూల్‌లో

పలమనేరులో...

అసైన్ భూముల చట్టసవరణ పై తెచ్చిన

ఆర్డినెన్స్ రద్దు చేయాలి

చర్చావేదికలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి- పలమనేరు: అసైన్‌మెంటు భూముల చట్టసవరణ ఆర్డినెన్స్ తెచ్చి దళితులకు భూమిని దూరం చేసి వారిని జీతగాల్లగా మార్చుతున్నారని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. గురువారం పలమనేరు పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో చర్చావేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా ప్రధానకార్యదర్శి ఓబుల్‌రాజు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన మతోన్మాద ఎజెండాను శరవేగంగా అమలు చేస్తుందని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతఘర్షణలను మరింత పెంచుతుందని విమర్శించారు. అసైన్డ్ భూముల చట్టాన్ని సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. బిజెపి వైసిపి ప్రభుత్వాల హయాంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని అన్నారు. బాస్ రాష్ట్ర కన్వీనర్ గణపతి, సంచర జాతి రాష్ట్ర కార్యదర్శి పూసల రవి, వికేసి జిల్లా కన్వీనర్ వినోద్, ఎస్సీ, ఎస్టీ సోషల్‌వర్కర్ మురళి, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు వలన దళితులపై దాడులు రోజురోజు పెరుగుతున్నాయని, దళిత క్రైస్తవులపై జరిగిన దాడులపై అధికార, ప్రతిపక్షాలు నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు పూర్తవుతున్న నేటికీ దళితులు ప్రాథమిక హక్కుల కోసం పోరాడాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కోనేరు రంగారావు కమిషన్ ప్రకారం ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాలు సాగుభూమి ఇవ్వాలని నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని పాలకపక్షాలను ప్రశ్నించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా, ఐద్వా మహిళా సంఘం జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, యువ మహిళ న్యాయవాది నవీన్‌చైతన్య, సిపిఐ డివిజన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నవరత్నాల పేరుతో పెద్దప్రచారం చేసుకుంటుందని, భూ పంపిణీ పథకాన్ని పదవ రత్నంగా ఎందుకు చేర్చలేకపోతున్నారని, భూపంపిణీ వల్ల దళితులు అభివద్ధి చెందుతారని తెలిపారు. దళితపేటలో నేటికీ స్మశాన వాటికలు, రోడ్లు, కనీసం మౌలిక సదుపాయాలు లేక దళిత ప్రజలు అనేటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై దాడులు చేసిన వారికి ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టారని వైసిపి ప్రభుత్వం దళితులను ఏ విధంగా మోసం చేస్తుందో అర్థమవుతుందని విమర్శించారు. మానవ హక్కుల ప్రతినిధులు పార్థసారథి వ్యవసాయ కార్మిక మండల నాయకులు గుర్రం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా కార్యదర్శి ఓబుల్‌రాజు

నేడు వైఎస్సార్ సున్నా వడ్డీ నిధులు విడుదల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో ఏడాదికి సంబంధించి శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం సహాయక సంఘ అక్కచెల్లెమ్మలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను ప్రజాసంకల్ప యాత్రలో చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా నుండి వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా 34,286 మహిళ సంఘాలలో ఉన్న 4,39,958 మంది మహిళలకు సంబంధించి రూ.50.34 కోట్లును రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి మహిళ సంఘాల బ్యాంక్ ఖాతాలకు జమచేయునున్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి వైఎస్సార్ సున్నా వడ్డీ నాలుగో విడత కార్యక్రమంకు జిల్లా ఇంచార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె.రోజా, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, లబ్ధిదారులు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈకార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

17న నైపుణ్యాభివృద్ధిశిక్షణకు అభ్యర్థుల ఎంపిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అమరాజా స్కిల్ డెవలప్‌మెంట్ 32వ బ్యాంచ్ అడ్మిషన్లు ఈనెల 17వ తేది అభ్యర్థుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు అమరరాజా బ్యాటరీస్ మేనేజ్‌మెంట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పూతలపట్టు మండలం, పేటమిట్ట గ్రామంలోగల అమర రాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో 32వ బ్యాచ్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, కావున 10వ తరగతి పాస్,ఫెయిల్ లేదా ఇంటర్ పాస్,ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతీయువకులు 17వ తేదీ ఉదయం 10 గంటలకి పేటమిట్ట గ్రామంలో గల అమర రాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కి వచ్చి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 90000 24919, 91004 77371 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇన్స్పైర్ మనక్ నామినేషన్ల పోస్టర్ల విడుదల

ఇన్స్పైర్ మనక్ నామినేషన్ల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇన్స్పైర్ మనక్ నామినేషన్స్ 2023-24 పోస్టర్స్‌ను జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జెడ్పి ఛైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థుల మదిలో మెదిలే సమాజం లోని సమస్యలకు సరికొత్త పరిష్కారాలు కనుగొనెవిధంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు గైడ్‌గా వ్యవహరించి ఇన్స్పైర్ మనక్ నామినేషన్లు సకాలంలో పూర్తిచేయాలనీ అన్నారు. జెడ్పి ఛైర్మెన్ మాట్లాడుతూ రెడీమేడ్ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించవద్దని తెలిపారు. డీఈఒ విజయేంద్ర రావు మాట్లాడుతూ గడువు తేది లోపు అన్నీ పాఠశాలలు పూర్తి చేయాలని, ఏ పాఠశాలకి ఎలాంటి మినహాయంపు లేదని తెలిపారు. చిత్తూరు జిల్లాను ఇన్స్పైర్ నామినేషన్లలో ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలపడానికి కషిచేయాలని జిల్లాలోని ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లకు జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ పెద్దిరెడ్డి వెంకట రమణరెడ్డి తెలిపారు. ఈనెల 31 గడువు తేదీ లోపు ఇన్స్పైర్ నామినేషన్లు పూర్తి చేయాలని సూచించారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని బిసి కార్పొరేషన్ ఈడి రబ్బాని అన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని సంక్షేమ భవనంలో సంక్షమశాఖల అధికార్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రబ్బాని మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వివిధ సంక్షేమశాఖల్లో అనేక సంక్షేమ కార్యాక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాలు అర్హులకు అందేలా కృషిచేయాల్సిన బాధ్యత సంక్షేమశాఖ అధికారులపై ఉందన్నారు. సాంఘీక సంక్షేమశాఖ డిడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ డివిజన్‌స్థాయిలో వర్క్‌షాలు నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సంక్షేమశాఖల అధికారులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 12 మందికి ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-శాంతిపురం: స్థానిక తుమిసి ప్రభుత్వ ఐటిఐ గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 12 మందికి ఉపాధి అవకాశాలు లభించినట్లు ప్రిన్సిపాల్ నాగేష్ తెలిపారు. హిందాల్కో కుప్పం కంపెనీ నిర్వహించిన ఈ జాబ్ మేళాలోల ఐటిఐ శిక్షణ విద్యార్థులైన ఫిట్టర్, టర్నర్, మిషినిస్ట్ ట్రేడ్లు నుండి 35 శిక్షణ విద్యార్థుల పాల్గొన్నారు. ఇందులో 12 మంది శిక్షణ విద్యార్థులు ఉద్యోగాల పొందగా మిగిలిన వారందరూ అప్రెంట్రిషిప్ వైపు మొగ్గు చూపారు. ఈ కార్యక్రమంలో హిందాల్కో కుప్పం కంపెనీ నుండి హెచ్ఆర్ మేనేజర్ ఆర్.విమల, ఐటిఐ ప్రిన్సిపాల్ జి.నగేష్ అధ్యాపకులు పాల్గొన్నారు.

'ప్రతి బాలికా డిగ్రీ వరకు చదవాలి'

ప్రజాశక్తి- యాదమరి: ప్రతి బాలిక కనీసం డిగ్రీ వరకు తప్పకుండా చదువుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి పిలుపు సంతోషంగా ఉందని పిఆర్‌టియు మహిళ జిల్లా కార్యదర్శులు హిమ బిందు, షహనాజ్ హర్షం వ్యక్తం చేశారు. డ్వాక్రా మహిళలకు జీరో వడ్డీ, ప్రతి మండలానికి ఒక బాలికల కాలేజీ, మహిళ టీచర్స్ చైల్డ్‌కేర్ సెలవులు, దిశ చట్టం వంటివి అందించిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలో ప్రతి బాలిక, మహిళా సోదరి రుణపడి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మహిళ నాయకులు స్వర్ణలత, కాంచన, త్రివేణి, సుగుణ, రేఖారాణి, సుశీల, సరస, ఫాతిమా, అఖిల భాను, దిల్షాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- యాదమరి: మండలంలోని పెరుమాళ్ళపెంట ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలు ఉపాధ్యాయురాలు గా సేవలందించి ఇటీవల జరిగిన బదిలీలలో చిత్తూరు మండలం చెర్లోపలి పాఠశాలకు వెళ్లిన పద్మశ్రీ ని గురువారం పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ రమేష్, కాశిరాళ్ళ పంచాయతీ సర్పంచ్ రాధమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి రుక్మిణమ్మ, ప్రసాద్‌లు మాట్లాడుతూ పద్మశ్రీ చేసిన సేవలను కొనియాడారు. అంకితభావంతో విద్యార్థుల ను తీర్చిదిద్దారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయులు మదన్ మోహన్‌రెడ్డి, సురేష్, క్రిష్ణయ్య, ధనంజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్ష

ప్రజాశక్తి- పలమనేరు: జిల్లా బాలికోన్నత పాఠశాలలో గురువారం ఎంఈవో పి.లీలారాణి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఫార్మాటివ్ అస్సెస్మెంట్ -1 మార్క్స్, ప్రోగ్రెస్ కార్డు, బైజ్యూస్, నాడునేడు పాఠశాలలు, అమ్మఒడి జగనన్న విద్యాకానుక, జగనన్న గోరు ముద్ద, వర్చ్యువల్, స్మార్ట్ టివి ద్వార విద్యార్థులకు ఆధునిక విద్య బోధిస్తోందని తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులు అందరూ జగనన్న విద్యాకానుకతో బడికి రావాలని సూచించారు. పాఠశాలలో వర్చ్యువల్ తరగతులు (డిజిటల్ క్లాస్) జరుతున్నందున విద్యార్థులందరూ కచ్చితంగా పాఠశాలకు హాజరవ్వాలని ఎంఈవో తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాల్గొన్నారు.

ఎంటీఎస్ టీచర్ల జీతాలు చెల్లింపునకు ఉత్తర్వుల జారీ

ప్రజాశక్తి -పలమనేరు: రాష్ట్ర విద్యాశాఖలో మినిమం టైమ్‌స్కేల్ విధానంలో నియమితులైన 1998 డిఎస్సీ ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపులకు సంబంధించిన జీవో 71 ప్రకారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయ సంఘం ఉద్యమనేత ఎన్.సోమచంద్రారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు ఆర్థిక శాఖ అనుమతులు రాకపోవడంతో జీతాలు లేక గత మూడు నెలలుగా సుదూర ప్రాంతాల్లో పనిచేస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనుక మండల విద్యాశాఖాధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రెజరీలలో వీరి జీతాలు, బిల్లులు సమర్పించాలని కోరారు. ఖజానా శాఖాధికారులు కూడా వీరి జీతాలు చెల్లింపులకు సత్వరం చర్యలు తీసుకోవాలని కోరారు.

కూతురిని తండ్రి వద్దకు చేర్చిన పోలీసులు

ప్రజాశక్తి- సోమల: ఇరికిపెంట పంచాయతీ ఎర్రనాగుల వారిపల్లెకు చెందిన మోహన్ కుమార్తె తీర్థప్రియ (17) తప్పిపోయినదని తండ్రి సోమల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకట నరసింహులు సిబ్బందితో కలిసి బాలిక కోసం వెతుకులాట ప్రారంభించారు. తండ్రికి తెలియకుండా బాలిక బంధువుల ఇంటి వద్ద ఉన్నదని గుర్తించి అక్కడికి వెళ్లి బాలికను తీసుకువచ్చి 9వ తేదీ సోమల తహసీల్దారు శ్యాంప్రసాద్ రెడ్డి ఎదుట హాజరపరిచి బాలికను తండ్రికి అప్పగించినట్టు ఎస్సై తెలిపారు.

ముద్ద చర్మవ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని వెజ్జుపల్లి పంచాయతీకి చెందిన బందార్లపల్లి గ్రామంలో గురువారం ఉదయం ముద్ద చర్మవ్యాధి నిరోధానికి పశు వైద్యశిబిరం నిర్వహించి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి నాగాంజనేయులు మాట్లాడుతూ వ్యాధిసోకిన పశువులకు 104 డిగ్రీల జ్వరంతో పాటు పశువుల చర్మంపై బొబ్బులు ఏర్పడడం, పశువులు సరిగా మేత మేయకపోవడం జబ్బు తీవ్రత ఎక్కువ కావడంతో పశువులు మరణించడం జరుగుతుంటాయన్నారు. ముద్ద చర్మవ్యాధి నిరోధానికి టీకాలను సకాలంలో వేసుకుని పశువులను ఆరోగ్యవంతంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ టీకాలు వేయడం వలన పాలు తగ్గిపోవడం, ఆవులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. నాలుగు సంవత్సరాల పైబడిన లేత దూడలకి ఈ టీకాలను వేసుకోవాలని రైతన్నలను కోరారు. కార్యక్రమంలో ఏహెచ్ ఏటి లావణ్య, గోపాలమిత్ర విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యంతోనే విద్యార్థుల విద్యాభివృద్ధి సాధ్యం



ప్రజాశక్తి- వికోట: విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమిష్టి బాధ్యత ఉందని ఎంపీపీ యువరాజ్ తెలిపారు. మండల పరిధిలోని ఓగు ప్రాథమిక పాఠశాలలో గురువారం నులి పురుగులు నివారణ సందర్భంగా అల్బెంజోల్ మాత్రలను ఎంపీపీ యువరాజ్ విద్యార్థులకు వేశారు. అలాగే వి.కోట మండలం పరిధిలో 155పాఠశాలల్లో 19,000 మంది విద్యార్థులతో అల్బెంజోల్ మాత్రలను మింగించాలని తెలియజేశారు. ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి మాధవి, రాజేష్‌నాయక్, ఎంఈఓ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: మండలంలో ముక్కళత్తూరు ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, డాక్టర్ దుర్గాదేవి, సీహెచ్వో శ్రీనివాసులు, ఎంఎల్ హెచ్ పీ శ్రేయ, ఏఎన్ఎం మోతీశ్వరి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని జెడ్పీ బాలికల హైస్కూల్, కొలమాసనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఆల్బాబెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. జిల్లా మలేరియా నివారణాధికారి ఎల్ శ్రీనివాసులు, మునిసిపల్ కమిషనర్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఎంఈవో లీలారాణి, మండల వైద్యాధికారి డాక్టర్ అనౌకి నిరంజన్ బాబు, మండల ఆరోగ్య విస్తరణాధికారి జయశంకర్ పాల్గొన్నారు.

గంగవరం: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా గురువారం మండలంలోని గండ్రజపల్లి ఉన్నత పాఠశాల నందు ఆల్బండాజోలే మాత్రలు పంపిణీ చేసినట్లు పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున, భాస్కర్, సూపెర్వైసోర్ జయమ్మ, రవిచంద్ర, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పాలసముద్రం: విద్యార్థుల్లో రక్తహీనతను నివారించడానికి, ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలని జిల్లా గణాంకల అధికారి జార్జ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పాలసముద్రం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మోహన్ కష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్వైజర్లు సుశీల, మురళి, హెచ్ఎం మీనాక్షి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమల మండలంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మండల వైద్యశాఖ సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి విద్యార్థుల చేత మింగించారు. సోమల, కందూరు, పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు భోజనానంతరం మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది జయసింహ, అమర్నాథ్, విజయలక్ష్మి, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిపురం: జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాల విద్యార్థులకు ఆల్బెండోజోల్ మాత్రలను పంపిణీ చేసి విద్యార్థులచేత మిగించారు. కార్యక్రమంలో వైద్యాదికారిని డాక్టర్ ఉషారాణి, వైద్య సిబ్బంది సుష్మ, ఆశా వర్కర్లు భగవతి, మునిలక్ష్మీ పాల్గొన్నారు.

కార్వేటినగరం: విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులురెడ్డి తెలిపారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయరెడ్డి, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వారి సహకారంతో సుమారు 250 విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు ఆల్బెండ్జోల్ ఇవ్వడం జరిగింది. అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం అచారి, డాక్టర్ లత, ఆరోగ్య సిబ్బంది మంజుల పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి కావాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జేసి పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ఎన్నికల విభాగం అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఫారం 6 కొత్త ఓటర్లకు 18 సంవత్సరాల నిండిన వారికి ఇవ్వాలని, ఫారం 8 చిరునామా మార్పులు కొరకు ఇవ్వాలన్నారు. ఓటర్లు తొలగింపు సంబంధించి ప్రొసీజర్ ప్రకారం జాగ్రత్తగా చేయాలన్నారు. అలాగే పలు అంశాలపై అందుకు సంబంధించిన కార్యాచరణపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, ఏఈఆర్ ఓలకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధివిధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేని వేగవంతం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో 5,60,676 కుటుంబాలు ఉన్నాయని, అందులో 4,09,681 కుటుంబాలను డోర్ టు డోర్ బి యల్ ఓ లు,బియల్ ఏ లు వెళ్ళి వేరిఫికేషన్ చేయడం జరిగిందని తెలిపారు. 77,155 కుటుంబాల బిఎల్ఓలు యాప్‌లో అప్‌లోడు చేయడం జరిగిందని తెలిపారు. 5517 కొత్త ఓటర్లను గుర్తించి అందులో 4661 మంది నుంచి ఫార్మ్‌ను తీసుకోవడం జరిగిందని, 10 ఓట్లు ఉన్న 5664 కుటుంబాలను గుర్తించి, అందులో 4022 కుటుంబాలను వేరిఫికేషన్ చేయడం జరిగిందని, 2572 ఫార్మ్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. 100 సంవత్సరాల పైబడిన 104 మంది ఓటర్లను గుర్తించి వెరిఫికేషన్ చేయడం జరిగిందని తెలిపారు. 6,7,8 ఫారం ద్వారా వచ్చినవి, ఆఫ్‌లైన్ నుండి ఆన్‌లైన్‌లో అప్‌లోడు చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న వారు, ట్రాన్స్‌జెండర్లు, నిరాశ్రయుల జాబితాను తయారీలోను ప్రత్యేకదృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్వీన్ బేగం, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వీరులను స్మరించుకుందాం

కార్వేటినగరం: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో మోహన్ మురళి

బంగారుపాళ్యం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని సంతబైలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజేశ్వరి పెద్దిరెడ్డిల ఆధ్వర్యంలో గురువారం 'ఆజాదీక అమత మహోత్సవ' వేడుకలలో భాగంగా చవటగుంట గ్రామానికి చెందిన వీరజవానులు రిటైర్డ్ మిలిటరీ (ఆర్మీ) బండి పరమేశ్వర రెడ్డి, సంతబయలు గ్రామానికి చెందిన సుబ్రమణ్యంరెడ్డిని శాలువులతో ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే 'నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం'లో వీరజవానులతో మొక్కలను నాటించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ వెంకటేశు, మహిళా పోలీస్ హైమావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పద్మావతి, సంతబయలు గ్రామపంచాయతీ సెక్రెటరీ నరేష్ పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలను తెలుగు అధ్యాపకులు డాక్టర్ బండి ప్రభాకర్‌రెడ్డి, బండి జ్ఞానేంద్ర రెడ్డి అభినందించారు.

సోమల: ఆజాదీకా అమత్ మహోత్సవంలో భాగంగా మండలంలోని నాలుగు పంచాయతీలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారాలను ఏర్పాటు చేశారు. కందూరు, ఇరికిపెంట, నెల్లిమంద, కామిరెడ్డి వారి పల్లి పంచాయతీలలో సచివాలయ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నా మట్టి నా భూమిపై ప్రజలకు తెలియజేశారు. అనంతరం నాలుగు పంచాయతీలలో ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ప్రజాప్రతినిధులు సర్పంచులు ప్రారంభించారు. పలుచోట్ల విశ్రాంత మిలటరీ ఉద్యోగులను సన్మానించారు. సర్పంచ్ బాషా మసూద్, శ్రీదేవి, రెడ్డప్ప, పంచాయతీ కార్యదర్శులు జయశంకర్, లోకేష్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాన్ని ప్రతి ఒక్కరూ చాటి చెప్పాలని సర్పంచ్ ఆకుల మంగమ్మ, ఎంపిడిఓ మోహన్ మురళీ అన్నారు. గురువారం మండల పరిధిలోని సీడీకండ్రిగ గ్రామంలో నాదేశం- నాభూమి నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పంచప్రాణ ప్రతిజ్ఞన చేయించారు. ఎపీఎం జాహ్నవి, టీఏ ఈశ్వర్, గోపి, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: స్వతంత్ర వీరులను స్మరించుకోవాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిమోజిపల్లి, తగ్గువారిపల్లి, మహాసముద్ర, పాలేరు, చికురుపల్లి, సంక్రాంతిపల్లి, మంగళపల్లి పంచాయతీలలో నాదేశం- నాభూమి కార్యక్రమం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వతంత్ర సమరయోధుల గుర్తుగా శిలాఫలకాలను ఏర్పాటు చేశారు ప్రతిజ్ఞ చేసి చెట్లు నాటారు. సర్పంచులు రేఖవాణి, ప్రియ, షర్మిలా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నూర్అహ్మద్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పొలంబడి క్షేత్రం పరిశీలన

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని పెద్దగేరి గపల్లి గ్రామంలో ఉన్నటువంటి వేరుశెనగ పంట పొలంబడి క్షేత్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ సందర్శించి పరిశీలించి రైతులకు పలు సూచనలను తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం, నాణ్యమైన దిగుబడి సాధించుట సహజ సిద్ధ వనరులతో సాగు చేయాలన్నారు. అలాగే భూసార పరీక్షలను అనుసరించి ఎరువుల వాడకం, విత్తన శుద్ధితో చీడపీడలను నివారించటంపై రైతులకు అవగాహన కల్పించారు. అంతర పంటల ద్వారా మిత్ర పురుగులను వద్ధి చేయటం, వేప గింజల కషాయంతో శత్రు పురుగులను నివారించటం, రసాయనక పురుగు మందుల వాడకం తగ్గించటం, పర్యావరణాన్ని పరిరక్షించటం వలన రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు అర్జించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమత, మండలంలోని రైతు భరోసా కేంద్రం సిబ్బంది, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ



ప్రజాశక్తి- సోమల: మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని నాలుగవ వార్డు మెంబర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా బుధవారం సాయంత్రం వరకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలైనట్టు ఎంపీడీవో నాగరాజు తెలిపారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని బెలుపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న 7వ వార్డు మెంబర్ మరణించడంతో ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. 7వ వార్డుకు కే.భరత్ కుమార్, కే.సిద్ధమ్మ. కే.మునిలక్ష్మమ్మ నామినేషన్లు వేశారు. అదేవిధంగా గౌనితిమ్మేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోనీ 2వ వార్డు మెంబర్ మరణించడంతో సి.రెడ్డప్ప గురువారం నామినేషన్ వేసినట్టు ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.

గుడిపల్లి: పిబి.వాడ గ్రామపంచాయతీకి చెందిన కమ్మగుట్టపల్లి, పాపానూరు, పిబి.వాడ గ్రామాలకు చెందిన 3, 4 వార్డులకు సంబంధించి టిడిపి మద్దతుదారులు గురువారం నామినేషన్లు పత్రాలను సమర్పించారు. ఎన్నిక 19వ తేదీ జరుగుతుందని, అదే రోజే ఫలితాలను వెల్లడిస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ మునిరాజు, యూనిట్ ఇంచార్జ్ రామచంద్ర, పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ హనుమంతు పాల్గొన్నారు

కార్వేటినగరం: మండల పరిధిలో అనారోగ్యం కారణంతో కత్తెరపల్లి సర్పంచ్ చిరంజీవి రెడ్డి మృతి చెందారు. 4వ వార్డు ఖాళీగా ఉండడంతో సర్పంచ్ పదవికి ఐదు, వార్డు సభ్యులకు రెండు నామినేషన్లు వచ్చిందని ఎన్నికల అధికారి గిరీష్ కుమార్ తెలిపారు. నామినేషన్ అభ్యర్థులతో పాటు ఎంపీపీ లతబాలాజీ, మండల వైసిపి కన్వీనర్ శేఖర్ రాజు, జెసిఎస్ మండల కన్వీనర్ పురంధర్, మండల కోఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ధనంజయ వర్మ, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: నెల్లేపల్లి పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియల భాగంగా మాజీ సర్పంచ్ మన్నారయ్య యాదవ్ రాజీనామా చేశారు. దీంతో గురువారం నామినేషన్ల ప్రక్రియ చివరిరోజు కావడంతో మాజీ సర్పంచ్ మన్నారయ్య యాదవ్‌కు సోదరుడు గంగయ్య యాదవ్, ఆయన భార్య మునెమ్మలు నామినేషన్లు దాఖలు చేశారు. వరతూరు పంచాయతీ 2 వార్డు కోసం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కొండేపల్లి పంచాయతీ 2వవార్డు పదవికి ఒకరే నామినేషన్ దాఖలు చేశారు. గంగాధరనెల్లూరు పంచాయతీ 9వార్డు మెంబర్ పదవికి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. రిటర్నింగ్ స్టేజ్ వన్ అధికారి శరవణరెడ్డికి అందజేశారని ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- గంగవరం: మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుందని, మండలంలోని అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు తప్పక హాజరుకావాలని తెలిపారు.

సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న రాజేష్



ప్రజాశక్తి - కార్వేటినగరం: పర్వేట్ నగరంలోని వల్లి దేవస్థానం సమేత శ్రీసుబ్రహ్మణ్య స్వామి వారిని గురువారం ఉదయం నూక తోటి రాజేష్, వైసిపి నాయకులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఈవో కష్ణ నాయక్ స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కార్వేటినగరంలోని శ్రీవేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్నారు. నాయకులు మాజీ జెడ్పిటిసి దేవకి లోకనాథరెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి మళ్లీ సీఎం జగనే...

ఈసందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికలలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సీఎం సక్సెస్ అయ్యారని, సీఎం చేపట్టిన సంక్షేమ పథకాల వల్లే విజయం సాధిస్తుందని గుర్తు చేస్తారు. విద్య వ్యవస్థలో నాడు- నేడు కార్యక్రమాల అమలు చేయడం చూసి ఇతర రాష్ట్రాల్లో కూడా అధికారులు బాగుందని చెప్పడం గొప్ప వరమన్నారు. రాష్ట్రం ఎంతో అభివద్ధి చెందిందని పేర్కొన్నారు.

వెదురుకుప్పం: మండలం చెంచుగుడి గ్రామంలో పందిగుంట చెంగారెడ్డి దంపతుల శుభస్వీకరణ కార్యక్రమానికి జెన్ అకాడమీ అధ్యక్షులు, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి నాయకులు నూకతోటి రాజేష్ చెంగారెడ్డి కుమారుడు లోకేష్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి

ప్రజాశక్తి- సోమల: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశాలను నిర్వహించారు. నంజంపేట, మల్లేశ్వరపురం, కందూరు ఉర్దూ పాఠశాల, చింపిరెడ్డిపల్లి పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశాలను నిర్వహించి తల్లిదండ్రులకు పలు సూచనలను ఉపాధ్యాయులు అందజేశారు. తమ పిల్లల చదువు భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు ఎప్పుడు శ్రద్ధ వహించి వారిని గమనిస్తూ ఇంటి వద్ద వారు నిత్యం చదువుతూ ఉండే విధంగా చూడాలని ఉపాధ్యాయులు కోరారు. అదేవిధంగా పాఠశాలల్లో సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు.

చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీ తథ్యం

ప్రజాశక్తి - రామకుప్పం: రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును కుప్పం నియోజకవర్గం ప్రజలు లక్ష ఓట్ల పైగా మెజారిటీ తో గెలిపించడం ఖాయమని టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునుస్వామి, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, చంద్రబాబు పిఏ మనోహర్, పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ అంజినేయరెడ్డిలు తెలిపారు. మండలంలో కుప్పం నియోజకవర్గ తెలుగు యూత్ ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర గురువారం ముగిసింది. గురువారం యాత్ర ఉన్సీగానిపల్లి, బల్ల పంచాయతీల్లో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత వారం రోజులుగా మండలంలో జరిగిన సైకిల్ యాత్ర కు అనూహ్య స్పందన లభించిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు సాదర స్వాగతం పలికారన్నారు. వైసీపీ అధినేత జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అరచేతుల్లో స్వర్గం చూపిన చందంగా... చెప్పిన మాటలు నమ్మి ఒట్లేసిన వారు తాము మోసపయామని గుర్తించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును లక్ష మెజారిటీతో గెలిపించేందుకు వారు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో రామమూర్తి, సుబ్రీ, బాలు, విశ్వనాథ్ తదితులున్నారు.

శంకరంబాడికి ఘననివాళి

ప్రజాశక్తి- పలమనేరు: 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' గీత రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో గురువారం కళామందిరంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు పి.శంకరనారాయణ నాయుడు మాట్లాడుతూ... అనేక రచనల ద్వారా తెలుగు భాషను సుసంపన్నం చేసిన వారిలో శంకరంబాడి ఒకరని అన్నారు. ఈ సందర్భంగా శతావధాని ఆముదాల మురళి రచించిన 'ప్రసన్నకవి శంకరంబాడి సుందరాచారి' పుస్తకాలను విద్యార్థులకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో పుష్ప, శివశంకర్‌రెడ్డి, మల్లంపల్లె నరేంద్ర, సుదర్శనాచారి, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి

టెండరు నోటీసు నెం.04/డి.యమ్/2023-24 తేది: 10.08.2023

టెండర్ నోటీసు

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి సాంకేతిక విభాగము నందు **1(ఒక) పనికి గాను కంప్యూటర్లకు కాట్రజ్ సప్లయర్** గాను రిజిష్టరు కంప్యూటర్ సేల్స్ మరియు సర్వీస్ ఏజెన్సీల నుండి ఉపాధ్యక్షులు, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు. దరఖాస్తుదారులు టెండరు ప్రకటన యొక్క పూర్తి వివరములకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, తుడ, తిరుపతి వారిని సంప్రదించవలెను.

సం/- **యస్.హరికృష్ణ**, యం.ఏ, యం.ఫిల్, ఉపాధ్యక్షులు, తుడా, తిరుపతి